www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 16  సంచిక : 92 ఆదివారం, ఆగస్టు 16, 2026 , పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## నీటి హక్కుల విషయంలో
# రాజీపడేదే లేదు

● పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం ● విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం ● మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ● టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం ● 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులును చేయడమే మా లక్ష్యం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ



**హైదరాబాద్,ఆగస్టు 15 :** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు,

మిగతా2లో...

## దేశ భవిష్యత్ ప్రగతికి
# సరికొత్త దిశానిర్దేశం

● ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం ● ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం ● సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేద్ర మోడీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 15 :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యు ఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమై న పునాదిగా మోడీ అభివర్ణించారు.

మిగతా2లో...

## భారత్ ప్రత్యేక గౌరవాన్ని
# సంపాదించుకుంది

- అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాలూ కలిసి పని చేస్తున్నాయి
- అంతర్జాతీయ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కృషి
- అంతర్జాతీయ స్వాతంత్ర్య వేడుకల వేళ రష్యా అధ్యక్షుడి ప్రశంసలు
- అంతర్జాతీయ ద్రౌపది ముర్ము, మోడీలకు పుతిన్ శుభాకాంక్షలు



2లో

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం



**సిద్దిపేట, ఆగస్టు 15 :** సిద్దిపేట పట్టణంలోని వైశ్య కన్వెన్షన్ భవనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా

మిగతా2లో...

## కేసీఆర్..సాగుపై
# చర్చకు సిద్ధమా?

● అసెంబ్లీలో చర్చిద్దాం రండీ..రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం
● జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు : ముఖ్యమంత్రి
● సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం




**మెదక్,ఆగస్టు 15 :** "తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి సాగు చేశాడు. తాము రైతులకు మేలు చేస్తుంటే ఫామ్‌హౌస్‌లో పడుకుని మాపై విమర్శలు చేస్తున్నాడు. సంగారెడ్డి గడ్డ నుంచి సవాల్ చేస్తున్నా.. రైతులకు తాము చేసిన మేలేంటో... మీరు చేసిన అన్యాయం ఏంటో చర్చించేందుకు అసెంబ్లీకి రండీ" అని ముఖ్యమంత్రి

మిగతా2లో...

## కళ్యాణలక్ష్మి రద్దుకు
# కాంగ్రెస్ కుట్ర

- ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్టు 15 :** రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రతిపక్షాలు మాత్రమే చెప్పడం లేదనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతిని బట్టబయలు చేసే పరిస్థితి వచ్చిందంటే

మిగతా2లో...




2లో

# నిరుద్యోగులకు తీపి కబురు

**హైదరాబాద్,ఆగస్టు 15 :** రాష్ట్రంలో నిరుద్యోగులకు శుభవార్త. వచ్చే వారం నుంచే వరుసగా కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సన్నాహాలు చేస్తోంది. కమిషన్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య

మిగతా2లో...

## ప్రజల అవసరాలు గుర్తించి
# సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,ఆగస్టు 15 :** తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను

మిగతా2లో...

## ఆదర్శం అక్రమ
# నిర్మాణానికా..?

- నేతగారి 'పలుకుబడి'కి 329లో నాలుగు అంతస్తులా?
- ఆగని నిర్మాణం.. మాజీ కార్పొరేటర్‌పై ఆరోపణలు
- 283 గజాల్లో నాలుగు అంతస్తుల నిర్మాణం.. అధికారులపై స్థానికులు గుర్రు.



వివరాలు 2లో

# ఆదర్శం అక్రమ నిర్మాణానికా..?

- నేతగారి 'పలుకుబడి'కి 329లో నాలుగు అంతస్తులా?
- ఆగని నిర్మాణం.. మాజీ కార్పొరేటర్‌పై ఆరోపణలు
- 283 గజాల్లో నాలుగు అంతస్తుల నిర్మాణం.. అధికారులపై స్థానికులు గుర్రు.

**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**
ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధి అక్రమ నిర్మాణానికి తెగబడడం గాజులరామారం మహదేవపురం ప్రాంతంలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. సర్వే నంబర్ 329లోని 283 గజాల స్థలంలో నాలుగు అంతస్తుల నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు అడ్డుకోకపోవడంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు. మహదేవపురం ప్రాంతంలోని సర్వే నంబర్ 329 భూమి గతంలో ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి స్థలంలో నిర్మాణం జరుగుతున్నప్పుడు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ నిర్మాణం కొనసాగడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**అధికారుల పాత్రపై ప్రశ్నలు.**
అక్రమ నిర్మాణాన్ని గుర్తించి అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో 283 గజాలలో జరుగుతున్న నిర్మాణాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు అది అక్రమ నిర్మాణమును తేల్చారు. అనంతరం దానిపై చర్యలకు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులకు భారీ ఎత్తున






ముడుపుల వ్యవహారం నడుస్తోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.

**329 భూమిపై మళ్లీ చర్చ.**
సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూమి ఆక్రమణలు, నిర్మాణాలపై గతంలోనూ వివాదాలు, ఫిర్యాదులు తెరపైకి వచ్చాయి. తాజాగా నాలుగు అంతస్తుల నిర్మాణం కొనసాగుతుండటంతో ఈ భూమి యాజమాన్యం, నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? భవన నిర్మాణ నిబంధనలు పాటించారా? ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి ఎవరు అనుమతులు ఇచ్చారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన నాయకులే అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు నిజమైతే ఇది ప్రజాప్రతినిధుల ప్రతిష్టకే మచ్చ అని స్థానికులు అంటున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, రాజకీయ పలుకుబడితో నిర్మాణాలు కొనసాగుతున్నాయనే భావన ప్రజల్లో నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది.

**సమగ్ర విచారణకు డిమాండ్.**
సర్వే నంబర్ 329లోని స్థలం వాస్తవంగా ఎవరి ఆధీనంలో ఉంది? అది ప్రభుత్వ భూమేనా? నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అనుమతులు ఉన్నాయి? నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉందా? అనే అంశాలపై రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు భూములను రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు భూముల వివరాలను తనిఖీ చేయకపోవడం వలన ప్రభుత్వ భూములు కూడా రిజిస్ట్రేషన్ అయినట్లు తెలుస్తోంది. 329 సర్వే నంబరు కూడా ఇదే కోవలోకి వస్తుంది. గత పాత రికార్డుల్లో ఈ సర్వే నంబర్ ప్రభుత్వ స్థలంగా సూచిస్తుంది. కానీ కొందరు ల్యాండ్ మాఫియా ప్రభుత్వ భూములను సైతం వెంచర్ చేసి విక్రయించినట్లు తెలుస్తోంది. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణం కొనసాగుతుందా? లేక అధికారులు చర్యలు తీసుకుంటారా? అనేది ఇప్పుడు గాజులరామారం మహదేవపురం ప్రజల్లో ఆసక్తికరంగా మారింది. బాధ్యత నాయకుడిగా ఉంటూ.. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు నిలదీస్తున్నారు.

# కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు.

**కుటుంబం కోసమే పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి**
రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హైకోర్టు తీర్పు**
కళ్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కళ్యాణలక్ష్మి అంశంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. లక్షలాది మంది ఆడబిడ్డల జీవితాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఆ పథకంపై స్పందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం లేకుండా పోయిందా? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కళ్యాణలక్ష్మి పథకాన్నే నిర్వీర్యం చేసే పరిస్థితికి తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సంక్షేమ పథకాలకు మంగళం**
బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కిట్‌ను రద్దు చేశారనీ, కళ్యాణలక్ష్మిని నిర్వీర్యం చేస్తున్నారని, షాదీ ముబారక్‌ను పక్కన పెట్టారని, రైతు బీమాను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన కార్యక్రమంగా మారిందన్నారు. నల్సార్ విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి కేటీఆర్ మద్దతు ప్రకటించారు.

ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించే హక్కును, ఆత్మగౌరవం కోసం నిలబడే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాకుండా, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్నవారి బాధ్యత అని అన్నారు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్ట్స్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6జి సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు. ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

**న్యూఢిల్లీ, 15 :** భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా దేశాల మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టంచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆంద్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చరిత్ర తెలుసుకుంటేనే ...భవిష్యత్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి చాలెంజ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన సభలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని హితవు పలికారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేల చొప్పున రూ.36 వేల కోట్లను70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

# సిద్దిపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారని, మనం సిద్దిపేట లో లాంఛనంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకుంటున్నామని అన్నారు. గతంలో కొత్తగా పెళ్లి అయిన రేషన్ కార్డులు వచ్చేవి కావని, ప్రజా పాలన ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ.. 365 రోజులు కొనసాగుతుందని రేషన్ కార్డులతో పాటు ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా తమకు రేషన్ కార్డు రాలేదని గత ఏడాది ప్రజా ప్రభుత్వం రాగానే తమకు రేషన్ కార్డు వచ్చిందని,రేషన్ కార్డు రాగానే ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పొందుతున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి ,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , పద్మశాలి ఫెడరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ,లైబ్రరీ చైర్మన్ ధరిపల్లి చంద్రం , ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,వివిధ గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిజిపిఎస్సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్ర సంగించారు. వచ్చే వారం నుంచి వరుస నోటిఫికేషన్లు జారీ చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగార్థుల భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియలోని ప్రతి ద శలోనూ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఛైర్మన్ సూచించా రు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ వంటి ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరీక్షలు, ఫలితాల ప్రక్రియలో వినియోగించనున్నట్లు వెల్ల డించారు. నిరుద్యోగ యువత నమ్మకాన్ని నిలబెడుతూ ఉద్యోగాల భర్తీ చేపడతామని స్పష్టం చేశారు. కమిషన్ సభ్యులు డాక్టర్ అమీర్‌ఉల్లాఖాన్, రజనీ కుమారి, సి.చంద్రకాంత్ రెడ్డి, ప్రొ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, కార్యదర్శి ఎం.హరితలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ÷ూష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ వందన




**(వెంకటాపూర్) ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 (పీపుల్స్ న్యూస్)**
80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పురస్కరించుకొని శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటాపూర్ మండలంలోనికి చెందిన ఉద్యోగులకు, అధికారులు మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు తీసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రం లోని మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ వందన సైతం మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వందనను కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుఅభినందనలు తెలియజేయటం తోపాటు ఘనంగా సన్మానించారు.

# నల్లగుంటకు మీ సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ను కోరుతున్న గ్రామస్తులు

**వెంకటాపూర్ (రామప్ప) (ములుగు) జిల్లా ప్రతినిధి ఆగస్టు 15( పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండలం నల్ల గుంట గ్రామానికి మీ సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాల నిమిత్తం దరఖాస్తులు చేసుకునేందుకు తాము సుమారు 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందనివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిత్యం ఉపయోగపడే కులం,ఆదాయం, నివాసం తో పాటు డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, తదితర సర్టిఫికెట్ నిమిత్తం దూర ప్రాంతానికి వెళ్లడం ఇబ్బందిగా మారిందని వారు పేర్కొన్నారు. నల్లగుంట గ్రామానికి మీసేవ మంజూరు చేస్తే ఇక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మీసేవ మంజూరి కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గానే నల్లగుంట గ్రామంలో సరిపడ జనాభా ఉన్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నల్లగుంట గ్రామానికి మీసేవ కేంద్రాన్ని మంజూరు చేయాలని వారు కోరుతున్నారు

# ఎస్ ఆర్ డిజి స్కూల్ భూపాలపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 15( పీపుల్స్ న్యూస్)**



ఎస్ ఆర్ డిజి స్కూల్ భూపాలపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం కృష్ణ చైతన్య మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం చేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం గురించి ప్రేరణాత్మకంగా వివరించారు. స్వాతంత్ర్య సమర సమయంలో ప్రజలు ఐకమత్యంతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన విషయాన్ని గుర్తుచేశారు.అప్పటి ప్రజల్లో ఉన్న ఐక్యత, దేశభక్తి, దేశభక్తితో కూడిన పాటలు, త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని, విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# అసమానతల నిర్మూలనే అసలైన స్వేచ్ఛ

### -బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్‌తోనే సాధ్యం
### -- మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రేవంత్‌రెడ్డి పాలన: దర్గా కరుణాకర్




**బాలానగర్ ఆగస్టు 16 ( పీపుల్స్ న్యూస్)**
దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు పూర్తిగా తొలగిపోయినప్పుడే భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్గా కరుణాకర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థమని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ప్రకాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్యామ్‌లాల్ బిల్డింగ్, ఎరుకల బస్తీ చౌరస్తా, అంబేద్కర్ నగర్ కాలనీ, అల్లం తోట బావి ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దర్గా కరుణాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా దర్గా కరుణాకర్ మాట్లా డుతూ స్వాతంత్ర్య సమర యోధులు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ తదితర మహనీ యులు కలలు కన్న సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులకు సమాన హక్కులు, అవకాశాలు లభించినప్పుడే స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందినట్లవుతుందని అన్నారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఆయన తెలిపారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగంపేట రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, హోసీ తోచర్, జైపాల్, జాన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రామాదేవి, ఏకే జాంగీర్, రాధ, చంద్రకళ, ఎరుకల సురేష్, శాంతి, కొండ కిరణ్, సాంబయ్య, పద్మారెడ్డి, బిట్టు, రాకేష్, సురేష్‌బాబు, పర్వేజ్, భారత, నరేందర్, శ్యామ్, మోహిత్, యాసిన్ తదితరులతో పాటు ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పసర సెయింట్ మేరీస్ దేశభక్తి చరిత్ర సృష్టించింది








**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 (పీపుల్స్ న్యూస్)**
ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర్యం. కానీ ఆ రోజు పసర గడ్డపై కనిపించిన దృశ్యం మాత్రం యుగాల పాటు గుర్తుండిపోయేలా ఉంది.ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర... సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణ ఉదయాన్నే త్రివర్ణ కాంతులతో వెలిగిపోయింది. చిన్నారుల చేతిలో చిన్న జెండాలు, పెద్దల గుండెల్లో పెద్ద దేశభక్తి.అదే సమయంలో రహదారిపై ఒక చరిత్ర కదులుతోంది. చేతుల్లో మోస్తున్నది కేవలం జెండా కాదు... అది మన త్యాగం, మన గర్వం, మన భారతమాత గౌరవం.భారత్ మాతా కీ జై" అంటూ మార్మోగిన ఒక్క నినాదం... వందల గొంతులతో కలిసి జాతీయ రహదారినే హోరెత్తించింది. రోడ్డుకు ఇరువైపులా నిలబడ్డ ప్రజలు కళ్ళు చెమర్చుకున్నారు. కొందరు సెల్యూట్ చేశారు. కొందరు పూలు చల్లారు.ఇది కేవలం ర్యాలీ కాదు. ఇది ఒక పాఠం. రాబోయే తరానికి దేశం అంటే ఏమిటో చెప్పిన జీవన పాఠం.పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్ రెడ్డి జెండా ఆవిష్కరించిన క్షణం నుండే వాతావరణం మొత్తం దేశభక్తి రంగులో మునిగిపోయింది. విద్యార్థులు "సారే జహా సే అచ్చా" ఆలపిస్తూ అడుగులు వేస్తుంటే... ఆ అడుగుల్లో భవిష్యత్ భారతం కనిపించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పసర ఎస్సై తాజుద్దీన్ విద్యార్థుల క్రమశిక్షణ చూసి అబ్బురపడ్డారు. "ఇంత క్రమశిక్షణ, ఇంత దేశభక్తి... ఇదే మన భారత్ కు నిజమైన బలం" అంటూ ప్రశంసించారు. స్వాతంత్ర్యం ఉచితంగా రాలేదని, దాని విలువను ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు.తల్లి తన బిడ్డ చేతిలో జెండా పట్టించి ర్యాలీలో నడిచింది. తండ్రి భుజాలపై ఎక్కించుకుని జెండా చూపించాడు. ఇది ఒక పాఠశాల కార్యక్రమం కాదు... ఇది ఒక కుటుంబం, ఒక గ్రామం, ఒక జిల్లా కలిసి చేసిన జాతీయ యజ్ఞం.ర్యాలీ ముగిసినా జనం కదల్లేదు. చివరి వరకు నిలబడి దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూశారు. ఫోన్లలో వీడియోలు తీసి "పసర గర్వం" అంటూ సోషల్ మీడియాలో పెట్టారు.ఈ రోజు పసర సెయింట్ మేరీస్ చేసింది ఏమిటి? 152 మీటర్ల జెండా ఊరేగించడమా? కాదు సార్... ఒక గ్రామంలోని ప్రతి గుండెలోనూ "నేను భారతీయుడిని" అనే స్పందనను మేల్కొలిపింది.

# గుండెల నిండా దేశభక్తితో

- మొగుళ్లపల్లి మండలంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం
- పభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసిన అధికారులు
- 80వ స్వాతంత్ర్య శుభదినాన పోతుగల్లులో అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేసిన సర్పంచ్ ఎలిగేటి తిరుపతి



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 15( పీపుల్స్ న్యూస్)**
చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు గుండెల నిండా దేశభక్తితో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మొగుళ్లపల్లి మండలంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థులు, యువకులు, అధికారులు, మహిళలు, రైతులు, కార్మికులు, కర్షకులు మరియు ప్రజలందరూ ఉదయాన్నే స్నానమాచరించి జాతీయ జెండా పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోడిశాల సురేందర్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గోడిశాల నవత గౌడ్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ముప్పు సురేష్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ సంపెల్లి నరసింగరావు, మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చాట్ల విజయ, అంకుశాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ క్యాతరాజు కవిత, పోతుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎలిగేటి తిరుపతి మరియు మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భ ంగా స్వాతంత్ర సమరయోధుల యొక్క త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలు ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యువకులు దేశ అభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో సర్పంచ్ ఎలిగేటి తిరుపతి గ్రామ పంచాయతీ ఆవరణంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ దినాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు.

# పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు.

- ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వ పెద్దపీట.
- ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం.
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 (పీపుల్స్ న్యూస్)**
పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించడంతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచి వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని, డి యం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు.

- ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వ పెద్దపీట.
- ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం.
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క








ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 (పీపుల్స్ న్యూస్)

పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించడంతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచి వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని, డి యం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- వివిధ కాలనీలు, బస్తీల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు
- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్ ఆగస్టు 16 ( పీపుల్స్ న్యూస్)

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమా లకు ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. జెండా ఆవిష్కరణ అనంతరం చిన్నారులు, యువ త, స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# రాజుకాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ




బాలానగర్ ఆగస్టు 16 ( పీపుల్స్ న్యూస్)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజుకాలనీలోని డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు కలమూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మహంకాళి శివశంకర్, ప్రధాన కార్యదర్శి చింతా నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు మోతే బాలరాజు, ముఖ్య సలహాదారు నల్లా విల్సన్, సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, చిరు నీలం, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారిణి కె. సురేఖ దుర్మరణం



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 ( పీపుల్స్ న్యూస్)

ములుగు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారిణి ( డి ఎం ఓ) కె సురేఖ దుర్మరణం చెందారు. తాడ్వాయి- పస్రా మధ్యలో ఆమె ప్రయాణిస్తున్న కారును లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారులో ప్రయాణిస్తున్న సురేఖతో పాటు మరొకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆ కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. కుమారుడు, భర్త మృతి విషాదం నుంచి కోలుకోకముందే నేడు జరిగిన ప్రమాదంలో సురేఖ కూడా మరణించడంతో బంధువులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సురేఖ గతంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారిణిగానూ సేవలందించారు. ఆమె ఆకస్మిక మృతి పట్ల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన కేరళ మాజీ సీఎస్ రాజీవ్ సదానందన్ ఐఏఎస్





ములుగు జిల్లా, ప్రతినిధి ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)

ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని కేరళ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రాజీవ్ సదానందన్ ఐఏఎస్ శనివారం సందర్శించారు. చారిత్రక, శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఆయన ఆలయ ప్రాంగణంలోని విశిష్ట నిర్మాణాలు, శిల్పాలు, ఆలయ చరిత్ర గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ శైలి, కాకతీయుల కాలం నాటి శిల్పకళా విశేషాలు, రామప్ప దేవాలయానికి లభించిన యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తదితర అంశాలను అధికారులు ఆయనకు వివరించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన రాజీవ్ సదానందన్, రామప్ప దేవాలయ శిల్పకళా సంపదను ప్రశంసించారు. రామప్పకు వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు, పర్యాటక అభివృద్ధి చర్యలపై కూడా ఆయన అధికారులతో చర్చించినట్లు తెలిసింది. చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు వాటి విశిష్టతను దేశ, విదేశీ పర్యాటకులకు మరింతగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజీవ్ సదానందన్ పర్యటన సందర్భంగా ఆయన వెంట టూరిజం అధికారి నేత్ర, రామప్ప ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, ఆర్ఐ రమేష్, హరిత మేనేజర్ శ్రవణ్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, బద్రు, దశరథ్ తదితరులు ఉన్నారు. అధికారులు ఆయనకు ఆలయ విశేషాలను వివరించి, పర్యాటక ప్రాంతంలో కొనసాగుతున్న సదుపాయాలు, నిర్వహణ అంశాలను వివరించారు. కేరళ మాజీ సీఎస్ రామప్ప దేవాలయాన్ని సందర్శించడం పర్యాటక వర్గాల్లో ఆసక్తిని కలిగించింది. తెలంగాణలోని కాకతీయుల వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయానికి ప్రముఖులు, పర్యాటకుల రాకతో ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం లభిస్తోంది.

# ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు ఘనంగా



రామగుండం ఎన్టీపీసీ :ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)

రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలను రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్ నర్రశాలపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయరు పాతి పెల్లి ఎల్లయ్య, హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజనరీ ఆలోచనలతో రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, , అభిమానులు, స్థానికులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామగుండం ఎన్టీపీసీ: ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**

రామగుండం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డులోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఏఎస్‌ఐ బుచ్చి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తి నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బుచ్చి నాయుడు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామగుండం ఎన్టీపీసీ : ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**

రామగుండం ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం టౌన్ షిప్ లోని బిఎంఎస్ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు కే. భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి భావాలను చాటుకున్నారు. కార్మికుల సంక్షేమం, ఐక్యత కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో చల్ల సత్యనారాయణ రెడ్డి, వేముల రాములు, పోగుల స్వామి, గాండ్ల కొమురయ్య, డి. నరసింహారెడ్డి, ఈ. రవీందర్, డి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్‌కు ప్రశంస

**రామగుండం ఎన్టీపీసీ: ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో విశేష కృషి చేసిన రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్‌ను రామగుండం పోలీసు కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. శనివారం ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను కమిషనర్ ప్రశంసించారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఎస్ఐ హరి శేఖర్‌ను అభినందించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తరఫున మరింత సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.



# ఘనంగా 3కే రన్

**రామగుండం ఎన్టీపీసీ : ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**







లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది మరియు విక్టరీ షోటోఖాన్ కరాటే క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 3 కిలోమీటర్ల రన్‌ను ఘనంగా నిర్వహించారు. భారత్ నగర్ బోర్డు నుంచి అన్నపూర్ణ కాలనీ మీదుగా మేడిపల్లి జంక్షన్ వరకు ఈ రన్ కొనసాగింది.కార్యక్రమంలో విక్టరీ షోటోఖాన్ కరాటే క్లబ్‌కు చెందిన సుమారు 200 మంది కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రన్‌ను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మాచీడి మహేందర్ గౌడ్, విక్టరీ షోటోఖాన్ కరాటే క్లబ్ గ్రాండ్ మాస్టర్ సురేష్, బోయపాటి రాము తదితరులు పాల్గొన్నారు. యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆధారం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా.

- నిరుపేద కుటుంబాలకు చేయూతగా ఎన్ఎఫ్‌బీఎస్ పథకం.
- 1,318 కుటుంబాలకు రూ.2.39 కోట్ల ఆర్థిక సహాయం.
- 765 మహిళా సంఘాలకు రూ.72.50 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు.
- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15( పీపుల్స్ న్యూస్)**

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన ములుగు జిల్లాలోని 1,318 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ.2 కోట్ల 39 లక్షల ఆర్థిక సహాయం, 765 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.72 కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటు ంబాలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తు న్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మహిళా సంఘాలు తమ జీవనోపాధి కార్యకలాపాలను విస్తరించుకొని, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా మరి ంత స్వయం సమృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.



# సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

- ములుగులో మిన్నంటిన దేశభక్తి.. అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు.
- చిన్నారుల ప్రదర్శనల్లో వెల్లివిరిసిన జాతీయ స్ఫూర్తి.
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

















**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 (పీపుల్స్ న్యూస్)**

సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా అట్టహాసంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్క త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.అనంతరం స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, జెడ్ పి హెచ్ ఎస్ ములుగు,పి ఎం శ్రీ టీ జి ఎం ఎస్ బండారుపల్లి,బ్రహ్మణి విద్యాలయం,టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి (బాలికల) ములుగు,బాలసదనం చిన్నారుల, విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలు ఆహూతులను అలరించడంతో పాటు ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాయి. విద్యార్థులను మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శన స్టాళ్లను మంత్రి సందర్శించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్పీ సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

●జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 ( పీపుల్స్ న్యూస్)**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి.హెచ్. మహేందర్, స్థానిక సంస్థలు జి. సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చిల్లకూరు మండలంలోని పలు కార్యాలయాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో జండా వందన కార్యక్రమం

**చిల్లకూరు, 15 ఆగస్టు**
80వ స్వాతంత్ర దినోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జండా వందనం సమర్పించిన తెలుగుదేశం పార్టీ చిల్లకూరు మండల అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిక్కవరం మాజీ సర్పంచ్ బొమ్మిళ త్రివిక్రమ్, పిఎసిఎస్ సీఈవో రాజినేని రామానాయుడు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు ఆగస్టు15**దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పెబ్బేరు మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి.వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఎమ్మార్వో కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి,మార్కెట్ యార్డ్, ప్రెస్ క్లబ్ తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, దేశభక్తి నృత్యాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. కొన్ని పాఠశాలల్లో క్రీడా పోటీలు, వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత విద్య, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎ ఐ టి యు సి అద్వర్యం లో కేటీపీపీ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**చెల్పూర్ కేటీపీపీ, ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**
ఎ ఐ టి యు హెచ్-64, తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ ఞ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేటీపీపీ రీజినల్ ప్రెసిడెంట్ కోల శ్యామ్ అధ్యక్షతన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ ఞ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను, విద్యుత్ రంగాన్ని పరిరక్షించుకోవడం కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని, ఆర్టిజన్ కార్మికులకు ఎ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ వర్తింపజేసే వరకు ఏఐటీయూసీ నాయకత్వం పనిచేయాలని అల్లం ఓదెలు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.కేటీపీపీ రీజినల్ ప్రెసిడెంట్ కోల శ్యామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ఆర్టిజన్ కార్మికులు ఐక్యతతో ముందుకు సాగాలని, ప్రజా రంగ సంస్థలను బలోపేతం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, హెచ్-64 రీజినల్ ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, కోశాదికారి బొమ్మకంటి పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి రవి ఆర్టిజన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సూర శశాంక్ రీజినల్ కమిటీ నాయకులు బానోత్ నరసింహ, సొల్లేటి సందీప్, అల్లం వేణు, మడికంటి రమేష్, బండారి నాగెష్, బైకాని రమేష్, పేరాల సతీష్, పెండెల సంపత్,ఓరుగంటి రాజు, కొల్గురి చిరంజీవి, సమీర్, పోట్ల గోపి, శ్రీపాల్,ఒంటేరు చందర్, బేల కోటి, ఐలయ్య,రవి, జగ్గారావు, పేరుక రాజేశ్వర్ రావు, కొప్పుల రవి, పొలసాని రవీందర్,బండి రాజు,మంతుర్తి రవి, ఉడారి తిరుపతి, నగేష్, బాలాజీ,స్వామి,పొనగంటి స్వామి, రాపాల సమ్మయ్య, లింగయ్య, దూడపాక మొగిలి మహిళా నాయకులు నిహారిక, అనూష పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ ఎస్ సి లో మెరిసిన కేజీబీవీ బాలికలకు నగదు బహుమతులు



**పెబ్బేరు, ఆగస్టు15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పీఎం శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు అంకిత, రేఖ, శ్రావణిలకు శనివారం నగదు బహుమతులు అందజేశారు.పెబ్బేరు ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ ఆనంద్,ధూపం రంగస్వామి సంయుక్తంగా బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థినుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని దాతలు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి పద్మ మాట్లాడుతూ విద్యార్థినులను ప్రోత్సహించిన దాతలకు పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాములు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం వల్ల మా విద్యార్థినులు మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు.

# విధుల పట్ల అంకితభావం

- చేసే వృత్తిలో నీతి, నిజాయితీ
- తప్పులు చేసే వారిపై కఠినత్వం
- ప్రజాసేవే లక్ష్యంప్రజాసేవే మార్గంగా పని చేస్తున్న ఎస్ఐ ముప్పు సురేష్
- ప్రజలకు విశిష్ట సేవలనందించడంలో ఆయనకు ఆయనే సాటి..ఆయనకు రారు ఎవరు పోటీ
- గంజాయి డ్రగ్స్,అక్రమ ఇసుక రవాణా, గుడుంబా అక్రమ రవాణాపై ఉక్కు పాదం
- నేరాల నియంత్రణకై సీసీ కెమెరాల ఏర్పాటు
- బైక్ దొంగతనాలు, ఇండ్ల చోరీల కేసులను చేదించడంలో ఆయన పాత్ర కీలకం
- జిల్లా ఉత్తమ పోలీస్ అధికారిగా ప్రభుత్వం గుర్తింపు



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 15 (పీపుల్స్ న్యూస్)**
ఉన్నతమైన చదువులను చదువుకుని..తనకు ఇష్టమైన పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించి..విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ..చేసే వృత్తిలో నీతి, నిజాయితీని పాటిస్తూ..తప్పులు చేసే వారిపై మాత్రం కఠినత్వాన్ని ప్రదర్శిస్తూ..ప్రజా సేవే లక్ష్యం..ప్రజా సేవే మార్గంగా పనిచేస్తూ..ప్రజలకు విశిష్ట సేవలందించడంలో ఆయనకు ఆయనే సాటి..ఆయనకు రారు ఎవరు పోటీ అనే విధంగా విధులను నిర్వహిస్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ముప్పు సురేష్ చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం ఆయనను జిల్లాలో ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపిక చేశారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను మండలంలోని తోటి ఉద్యోగులు, ప్రజలు కొనియాడారు. మండలంలో డ్రగ్స్, గంజాయి, అక్రమ ఇసుక రవాణా, గుడుంబా అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపారు. నేరాల నియంత్రణకై మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేశారు. బైక్ దొంగతనాలు, ఇండ్ల చోరీల కేసులను త్వరితగతిన చేదించడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించడం, యువత చెడు మార్గం వైపు పయనించకుండా వారిని చైతన్యం చేస్తూ..పాఠశాలల్లో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులను నిర్వహించడం విధుల్లో చేరిన ఆరు నెలల్లోనే పేరు ప్రఖ్యాతులు పొందడం ఆయనకే సాధ్యమైందని మండలంలో మేధావులు చర్చించుకోవడం గమనార్హం.

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సరికొత్త నిర్ణయం

## - ఆ గ్రామంలో మద్యం అమ్మితే 50,000 జరిమానా




**మంథని, ఆగస్టు 15:**
80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది. కన్నాల గ్రామంలో వచ్చే నెల ఒకటో తారీకు నుండి మద్యం అమ్మితే 50,000 జరిమానా కట్టవలసిందిగా శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గట్టయ్య తీర్మానం చేశారు. ఆ తీర్మానం కాపీని మంథని పోలీస్, ఎక్సైజ్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కృష్ణవేణి, చంద్రు పద్మ, కీర్తన, సంపత్, రజిత, అనిల్, శ్రావణ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రమేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు మహేందర్, సురేష్, వంశీ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## హస్నాపూర్ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**హస్నాపూర్, 15 ఆగష్టు**

భూత్పూర్ మండలం హస్నాపూర్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంజీవ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంథని కోర్టు ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మంథని, ఆగస్టు 15 :** మంథని సీనియర్, జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి భవాని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి అపర్ణ మల్లాది, అదనపు సివిల్ న్యాయమూర్తి సుధారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. అలాగే మంథని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆరీఫోద్దీన్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో సీఐ బుద్దే స్వామి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీజారెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గంలో ప్రజలను ఏకం చేశారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, హక్కుల కోసం కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంథని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కేవీఎల్ఎన్ కర్ణె హరిబాబు, ప్రధాన కార్యదర్శి ముస్కుల సయేందర్ రెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు అర్ధ కుమార్, ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, రఘోత్తం రెడ్డితో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ సీతారామ సేవా సదన్ ప్రాంగణంలో సదన్ అధ్యక్షుడు కర్ణె హరిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు కొల్లారపు శ్రీనివాస్, శ్రీరంభట్ల అంబరీష్, అవధానుల పాపయ్య, దుద్దిళ్ల గణపతితో పాటు వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**భూత్పూర్, 15 ఆగష్టు** మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జియంఆర్ గారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1కోటి 06 లక్షల 28 వేల 092 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు. రాష్టంలోని సుమారు 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు ఆహార భద్రతను మరింత పటిష్టంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా స్మార్ట్ రేషన్ కార్డుల విధానం దోహదపడుతుందని అన్నారు. పేదల కడుపు నింపడం, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారికి, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలియజేశారు.

## నర్సింగాపూర్ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 15 ( పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీ, ప్రాథమిక పాఠశాల ఆవరణలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జాతీయ జెండాతో అలంకరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలపించారు . స్వాతంత్ర సమరయోధుల, త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్, సర్పంచ్ మడిపల్లి రాజేశ్వరి కుమార్, ఉప సర్పంచ్ గొర్రె ఓదెలు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ ,ఉపాధ్యాయులు మాదాసు సుమన్, అంగన్వాడి టీచర్ సరోజన, సిఏ పొలం ప్రసన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సమ్మక్క, కారోబార్ కార్తీక్, గ్రామపంచాయతీ సిబ్బంది మారపెల్లి స్వామి ,ఓదెలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కృషి స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు,

● మహనీయుల వేష ధారణలలో చిన్నారులు,












**కుత్బుల్లాపూర్ ;ఆగస్టు 15 ( పీపుల్స్ న్యూస్ )**

గండిమైసమ్మ లోని కృషి స్కూల్ బ్రాంచ్ 3లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి చిన్నారులు మహనీయుల వేశాధారణలలో త్రివర్ణ పతాక జండాను చేతిలో పట్టుకొని హాజరయ్యారు . అనన ంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ ప్రిన్సిపాల్ పోర ంకి నదియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశభక్తిని చాటారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిద ండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, పిల్లలను ప్రోత్సహిస్తూ సంబ రాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు, పాఠశాల సిబ్బంది, తల్లిదం డ్రులు, విద్యార్థుల సమక్షంలో వేడుకలు ఘనంగా ముగిశాయి..

## బాలానగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● పీజేఆర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

● డివిజన్ అధ్యక్షులు పులి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



**బాలానగర్ ఆగస్టు 16 ( పీపుల్స్ న్యూస్)**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పులి శివకుమార్ గౌడ్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి ఆశయాలను నేటి తరాలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. బాలానగర్ డివిజన్ అధ్యక్షులు పులి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన రోజని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ఎప్పటికీ మరువరాదని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల మధ్య ఉంటుందని తెలిపారు. ఈ వేడుకల్లో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏఎంసీ మార్కెట్ చైర్మన్ పుష్పారెడ్డి, మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పులి శ్రీకాంత్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి మదన్ మోహన్, సీనియర్ నాయకులు రవీందర్ ముదిరాజ్, సత్యపాల్ రెడ్డి, ఎరుపుల మహేందర్, రామ్ మోహన్, బీరగోని సదా గౌడ్, దండు రవీందర్ చంద్ర గౌడ్, బీఎస్ఎస్ కుమార్, కన్నయ్య, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు సాయి భారతి, పద్మావతి, ఊర్మిళ, శ్రేమలత, శ్వేతా వసంతతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. జై హింద్.. జై కాంగ్రెస్.. అంటూ నినాదాలతో పీజేఆర్ విగ్రహం పరిసరాలు మార్మోగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి

# దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి















రామగుండం ఎన్టీపీసీ : ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)

దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) చందన్ కుమార సమంత పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఎన్టీపీసీ రామగుండం & తెలంగాణ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పీటీఎస్ టౌన్‌షిప్‌లోని ఎంజీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈడీ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వందేమాతరం గీతాలాపన నిర్వహించి , జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సీఐఎస్ఎఫ్ సిబ్బంది త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఈడీ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. స్వేచ్ఛతో పాటు బాధ్యతను గుర్తిస్తూ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ అభివృద్ధితో పాటు దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. జాతీయ గీతాలాపన, సీఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్ ఆధ్వర్యంలో త్రివర్ణ ప్రదర్శన, టౌన్‌షిప్ సెక్యూరిటీ, సీఐఎస్ఎఫ్, పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లతో నిర్వహించిన కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం త్రివర్ణ బెలూన్లను గాల్లోకి వదిలారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా జీఈఎం బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. బాలభవన్, విద్యావిహార్ వెల్ఫేర్ వింగ్, డ్రిల్ బృందం, టౌన్‌షిప్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాగ్‌పూర్‌కు చెందిన మిసెస్ ఏరోవిజన్ ఏరోమోడలింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఎరో షో ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. కవాతులో ప్రతిభ కనబరిచిన బృందాలకు పరేడ్ అవార్డులు, ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపు జ్ఞాపికలు, ప్రోత్సాహక అవార్డులు అందజేశారు. బీయూహెచ్ మెరిటోరియస్ అవార్డులు, హెల్త్ ఛాంపియన్స్ & వెల్‌నెస్ అవార్డులు కూడా ప్రదానం చేసి ఉద్యోగుల ప్రతిభ, ఆరోగ్యం, సంక్షేమానికి చేసిన కృషిని గుర్తించారు. ప్రముఖులు ధన్వంతరి ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగుల పట్ల ఆప్యాయత, మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత,సిఐఎస్ ఎఫ్ కమాండెంట్ నవనీత్ కౌర్,ఎన్టీపీసీ ఉన్నత అధికారులు ,వివిధ స్కూల్ స్టూడెంట్స్,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ



నర్వ, 15 ఆగస్టు

నర్వ మండల పరిధిలోని లంకల గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు నూతన డిజిటల్ రేషన్ కార్డులను మంత్రి వాకిటి శ్రీహరి కలెక్టర్ సిహెచ్ ప్రియాంక చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నూతన డిజిటల్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు అని అన్నారు. లబ్ధిదారులు నూతన డిజిటల్ రేషన్ కార్డుల అందుకోవడంలో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మండల ఉపాధ్యక్షులు.శరణప్ప.మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగన్న వివేకవర్ధన్ రెడ్డి మండల నాయకులు , వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# గత సంవత్సరంలోని టెన్త్ క్లాస్ టాపర్లకు పదివేల రూపాయల చెక్కులు అందజేత

**- 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో టాపర్లకు నగదు ప్రోత్సాహం**



నర్వ, 15 ఆగస్టు నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఆవరణలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అత్యంత ఘనంగా జరుపుకున్న విద్యార్థులు.ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులు తెలుగు, హిందీ ఇంగ్లీష్ భాషలలో చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు విశేషంగా అలరించాయి. స్వాతంత్ర దినోత్సవంపురస్కరించుకుని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నర్వ సర్పంచ్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు.అనంతరం గత విద్యా సంవత్సరంలో ప్రకటించిన విధంగా గ్రామ సర్పంచ్ శ్రీ హనుమంత్ రెడ్డి. పదవ తరగతిలో 550 మార్కులకు పైబడి సాధించిన ముగ్గురు టాపర్స్ కు ఒక్కొక్కరికి రూ. 10,000/- నగదు ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. టెన్త్ క్లాస్ టాపర్ నగదు బహుమతి అందుకున్న విద్యార్థులు.కే. పల్లవి.కే. శిరీష.జి. ప్రసన్న.పాఠశాలప్రధానోపాధ్యాయురాలు సునీత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి సంతోష గ్రామ ప్రముఖుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ప్రోత్సాహకం విద్యార్థుల ఉన్నత చదువులకుఎంతగానోఉపయోగపడుతుందని భవిష్యత్తులో 560 మార్కులకు పైగా సాధించిన వారికి కూడా రూ. 10,000క్యాష్ ప్రైజ్ ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నర్వ సర్పంచ్. హనుమంత్ రెడ్డి.ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు వార్డ్ మెంబర్స్ పూర్వపు చైర్మన్ అయ్యన్న పూర్వ విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఆర్డీవో సురేష్**

మంథని, ఆగస్టు 15



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంథని ఆర్డీవో సురేష్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో సమరయోధులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని తెలిపారు.వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు.సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి,బాధ్యతాయుతమైన పౌరసత్వంతో సాగాలని కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు మంథని పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,కోర్టు, పోలీస్ స్టేషన్, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆరిఫోద్దీన్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీజారెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.మంథని కోర్టులో సీనియర్ సివిల్ న్యాయమూర్తి భవాని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి అపర్ణ మల్లాది,అదనపు సివిల్ న్యాయమూర్తి సుధారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.మంథని పోలీస్ స్టేషన్లో సీఐ బుద్దే స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎస్సై సందీప్ కుమార్ గౌరవ వందనం సమర్పించారు.శ్రీ సీతారామ సేవా సదన్ లో అధ్యక్షుడు కర్ని హరిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఆయా కార్యక్రమాల్లో అధికారులు, న్యాయవాదులు,పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొడుమూరి కవితాబోదులరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్బుక్స్ మరియు విద్యాసామగ్రి పంపిణీ

ఖమ్మం /నేలకొండపల్లి/ఆగస్టు15/(పీపుల్స్ న్యూస్ )



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం నాడు కొడుమూరి కవితాబోదులరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నోటుబుక్స్ మరియు విద్యాసామగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ కొడు మూరి దిలీప్, వైస్ చైర్మన్ కొడుమూరి కవితలు పాల్గొని పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోదులబండ సర్పంచ్ కట్టికోల నాగార్జున గౌడ్, కొడుమూరి అనూష,ఉపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ నిర్మలకుమారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతు నరేందర్,ఇరు పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, నివేద, ఇవాన్సిక,ఉదారు శివాజీ, ఉదారు ఇంద్ర, బ్రహ్మం, చింతలపాటి రామదాసు గౌడ్, కట్టికోల చిన్ని కృష్ణయ్య గౌడ్, కట్టికోల వెంకటేశ్వరరావు, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ జి లక్ష్మి, కట్టికోల సైదులు, కందుల మహేష్, నాగరాజు,,, పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు











**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ హాజరయ్యారు. ముందుగా సీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ,, స్వాతంత్ర్యశీ సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని సీపీ అన్నారు. అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందినప్పటికీ రాజ్యాంగ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలు, చట్టాల అమలులో సమస్యల కారణంగా స్థిరత్వాన్ని సాధించలేకపోయాయని, భారతదేశం మాత్రం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థతో 80 ఏళ్లుగా స్థిరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశం సాధించిన ప్రగతికి ప్రతి భారతీయుడు గర్వపడాలని అన్నారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ఇతర పెట్టుబడులు పెరగాలంటే శాంతిభద్రతలు కీలకమని, ఈ విషయంలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సీపీ అన్నారు. ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహించడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి, మరిన్ని పెట్టుబడులు రావడానికి పోలీసులు తమ వంతు సహకారం అందిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన నలుగురు పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, మరో 15 మంది పోలీసు సిబ్బందికి సేవా పతకాలను సీపీ అందజేశారు. పతకాలు అందుకున్న వారిని అభినందించి, ఇదే అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెందిన చిన్నారులకు బహుమతులు అందజేసి, వారితో కలిసి సీపీ డా. ఎం. రమేష్ ఫొటోలు దిగారు. చిన్నారులతో ముచ్చటించి వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యం



**ఉప్పల్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్ ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**

ఉప్పల్‌లోని ప్రజ్ఞాన్ ది స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. 5వ తరగతి విద్యార్థి బొమ్మ సాత్విక్ నాయకత్వంలో విద్యార్థులు సమన్వయంతో నృత్య ప్రదర్శన చేశారు. త్రివర్ణ పతాకాన్ని ప్రతిబింబించే దుస్తులతో విద్యార్థులు చేసిన ప్రదర్శన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేడమ్ శకుంతల గారు, ఉపాధ్యాయులు అరుణ, నళిని, ఎలిజబెత్, సువర్ణ, శ్రావంతి, రోజా, నవనీత, నాగమణి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. 5వ తరగతి లీడర్ బొమ్మ సాత్విక్‌తో పాటు నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**కూకట్‌పల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య గీత తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఎంతో మంది మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# ఎస్.ఓ.టి. ఆర్.సి.పురం సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** నూతనంగా ఏర్పాటైన ఎస్.ఓ.టి. ఆర్.సి.పురం సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనాన్ని శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న వసతులు, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాలపై నిఘా, కీలక కేసుల దర్యాప్తులో ఎస్.ఓ.టి. విభాగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంలో భాగంగా ఎస్.ఓ.టి. విభాగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టి. డీసీపీ పి. శోభన్ కుమార్, అడిషనల్ డీసీపీ టి. గోవర్ధన్, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, సైబరాబాద్ పరిధిలోని వివిధ జోన్లకు చెందిన ఎస్.ఓ.టి., సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఎస్.ఓ.టి. సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో యువతే కీలకం

- యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ఉందని, ఉన్నత చదువులు, నూతన ఆవిష్కరణల ద్వారా దేశ అభివృద్ధిలో విద్యార్థి యువకులు నవ భారతాన్ని నిర్మించాలని కోరారు. శనివారం కె.పి.హెచ్.బి. హౌసింగ్ బోర్డు కాలనీ 7వ ఫేస్ లో, జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారుడు ఎరవెల్లి జగన్ హాజరై మాట్లాడారు. యువత ప్రస్తుతం జెన్ జీ కాలంలో ఉన్నామని, విద్యార్థుల శక్తి ఎలాంటిదో దిల్లీలో, జార్ఖండ్ లో చేసిన ఉద్యమాల వల్ల ప్రపంచం చూసిందని తెలిపారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే ఎలాంటి ఉద్యమాలకైన వెనుకాడబోమని తెలిపారు. యువత మత్తు వైపు కాకుండా, తెలివితో తేజస్సు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అనంతరం కాలనీ లో ఉన్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్ను పెన్సిల్ పంపిణి చేసి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

# కెనరా బ్యాంక్ ప్రోత్సాహక ఉపకార వేతనాల పంపిణీ

**రాజాపేట, ఆగస్టు 15**

రాజాపేట మండలంలో సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ యాదాద్రి గుట్ట శాఖ వారు (ప్రోత్సాహక ఉపకార వేతనాలు) శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల సమావేశంలో బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్ రావు పాల్గొని, 10వ తరగతి వరకు ప్రతి తరగతి నుంచి విద్యలో విశేష ప్రతిభ కనబరిచిన ఒక ఎస్సీ బాలికను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ. 5,000/- చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులకు చేయూ తనందించేందుకు బ్యాంక్ వారు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు..

## నిరుపేదలకు అన్నదానం, వస్త్రాల పంపిణీ



**వరంగల్, ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సామాజిక సంస్కర్త పెసరు తిలక్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సేవా కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అన్నదానం చేయడంతో పాటు పంచెలు, వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెసరు తిలక్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన, నిరుపేదలైన వారికి ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన రీతిలో సహాయం అందించాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ఇండ్ల కిరణ్ కుమార్, గణేష్, రాకేష్, భువనేశ్వర్, వర్ధన్, తేజ, యశ్వంత్ తదితరులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**అడ్డగుట్ట, ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అడ్డగుట్ట బస్టాప్, బాబు జగ్జీవన్ రామ్ (బిజెఆర్) భవన్, ఏ, సి డ డి సెక్షన్ , తుకారాం గేట్ గడ్డమీది బస్తి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హనుమకొండ ,ఆగస్టు 15** 49 వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని ఏ బ్లాక్, సి బ్లాక్‌లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మానస రాంప్రసాద్ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నారాయణగిరి శ్రీనాథ్, కాలనీ కమిటీ సభ్యులు బోడ రాము, బొల్లం విఠల్, సాంబరాజు కిరణ్,దర్గా రాజు,ఓరం సమ్మయ్య, కోట నాగేంద్ర ప్రసాద్ , నరసింహ మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశభక్తి, ఐక్యత, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్‌సిటీ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పేట్ల బురుజులోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించారు.దేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘన నివాళు లర్పించారు. అనంతరం విధి నిర్వహణలో అంకితభావం, విశేష ప్రతిభ కనబరిచిన 72 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఆహార కల్తీని సమూలంగా అరికట్టేందుకు ప్రత్యేకంగా హెచ్-ఫాస్ట్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అధికారుల సమన్వయంతో పనిచేస్తూ.. కల్తీదారులపై జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి శోభాయాత్రలతో పాటు ఇటీవల ముగిసిన చారిత్రక ఆషాఢ బోనాల ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసేలా అహర్నిశలు బందోబస్తు నిర్వహించిన సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. సైబర్ నేరగాళ్ల ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ ఆక్టోపస్' ప్రారంభించామని, దేశంలోనే తొలిసారిగా తీసుకొచ్చిన 'సీ-మిత్ర' వర్చువల్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా ఇప్పటివరకు 1,700కి పైగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశామని వెల్లడించారు. ఫిర్యాదుల నమోదుకు 'ఏఐ కాప్‌రైటర్' యాప్ ఎంతగానో తోడ్పడుతోందన్నారు. ముఖ్యమంత్రి.ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన 'స్పందన - తక్షణ రక్షణ' మహిళా రెస్పాండర్ వ్యవస్థ రోజుకు సగటున 30 ఫిర్యాదులను స్వీకరిస్తూ సత్వర సేవలు అందిస్తోందని, త్వరలోనే 300 మంది మహిళా సిబ్బందికి డ్రైవింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. నగరంలో మాదకద్రవ్యాల నియంత్రణకు 'హెచ్-న్యూ' విభాగాన్ని మరింత బలోపేతం చేశామని, డ్రగ్స్ విషయంలో ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ ఆర్.వెంకటేశ్వర్లు, చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ఖారే, టాస్క్‌ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, డీసీపీ (అడ్మిన్) కె.వెంకట లక్ష్మి, అదనపు డీసీపీ బి.కిష్టయ్యలతో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హన్మకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**







**హన్మకొండ, ఆగస్టు 15 :** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ,, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. హన్మకొండ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, మత్స్య, గృహ నిర్మాణ, విద్య, జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను శకటాలు, ప్రదర్శనల ద్వారా వివరించాయి. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, ప్రదానం చేశారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డిసిపి ధార కవిత, ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్ ఓ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూములపై బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని మోసం

**- 20కి పైగా కేసుల్లో నిందితుడైన అంతర్రాష్ట్ర కేటుగాడిని అదుపులోకి తీసుకున్న సీసీఎస్ పోలీసులు**



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** సొంత ఆస్తులు, స్థలాలపై బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని నమ్మించి, ఆ సేల్ డీడ్ కాగితాలను మూడో వ్యక్తికి బదిలీ చేసి కోట్లాది రూపాయల మేర ఘరానా మోసాలకు పాల్పడుతున్న కిలాడీ కేటుగాడిని హైదరాబాద్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ (సీసీఎస్) పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం....... రంగారెడ్డి జిల్లా కొండాపూర్ నివాసి నునావత్ యుగంధర్ (34) ఫిర్యాదుదారుడికి రూ. 60 లక్షల ఆర్థిక సాయం అందించిఆ ఆస్తిని వేరొకరికి విక్రయించనని ఒప్పందం చేసుకుని సేల్ డీడ్ రాయించుకున్నాడు. అయితే, ఫిర్యాదుదారునికి తెలియకుండా ఆ సేల్ డీడ్‌ను దుర్వినియోగం చేస్తూ ఆ ఆస్తిని మూడో వ్యక్తి పేరిట మార్చేశాడు. అనంతరం ఆ ఆస్తిని కుదువబెట్టి ఆక్సిస్ బ్యాంక్ నుండి సుమారు రూ. 1.50 కోట్ల మేర రుణం పొంది, డిఫాల్ట్ అయ్యాడు. బ్యాంక్ అధికారులు రుణం చెల్లించాలని ఫిర్యాదు దారునికి నోటీసులు పంపడంతో నిందితుడి మోసం బయట పడింది. నిందితుడు యుగంధర్ ఆస్తులపై రుణాలు ఇప్పిస్తామని నమ్మించి ఇప్పటివరకు 30 మందికి పైగా అమాయకులను నమ్మించి సుమారు రూ. 10 కోట్లకు పైగా మోసగించినట్లు విచారణలో తేలింది. నిందితుడిపై ఇదివరకే 12 క్రిమినల్ కేసులు, 08 సివిల్ మరియు చీ× యాక్ట్ కేసులు నమోదయ్యాయి. మరో 4 కేసుల్లో నిందితుడు పరారీలో ఉన్నాడు. హైదరాబాద్ సీసీఎస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణలో, ఈఓడబ్ల్యూ టీమ్-ఎ ఏసీపీ కె. కిరణ్ మార్గదర్శకత్వంలో ఎస్ఐ జి. అనిల్ కుమార్ , సిబ్బంది నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఆస్తులపై రుణాలు ఇప్పిస్తామంటూ వచ్చే నకిలీ ఫైనాన్స్ కన్సల్టెన్సీలు, వ్యక్తిగత మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఆస్తుల పత్రాలు అప్పగించే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని సీసీఎస్ డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు**



**వరంగల్, ఆగస్టు 15:** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి క్లబ్ కమిటీ బాధ్యులు, వివిధ జర్నలిస్టు యూనియన్ల నేతలు, సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జెండా వందనం అనంతరం అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు త్వరలోనే ఇంటి స్థలాలు అందించేందుకు తగిన ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. మరో పది రోజుల్లో ఇందుకు సంబంధించిన విధి విధానాలను నేతలు ప్రకటిస్తారని చెప్పారు. నిబంధనలు నచ్చిన సభ్యులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, హౌజింగ్ కమిటీ స్క్రీనింగ్ అనంతరం అర్హత ఉన్న వారిని సభ్యులుగా చేర్చుకుంటామని స్పష్టం చేశారు. సభ్యులకు ప్రాధాన్యత ఇస్తామని, ను మిత్రపక్షంగా భావిస్తూ వారికి, తటస్థ జర్నలిస్టులకు కూడా ప్రాధాన్యత కల్పించి కలుపుకుపోతామని నాగరాజు తెలిపారు. ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నాయని, సభ్యుల ఇన్సూరెన్స్ కోసం కమిటీ ఏకగ్రీవ నిర్ణయంతో క్లబ్ నిధులు వినియోగించామని పేర్కొన్నారు. తమపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తూ, బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, కేసులు పెట్టినా వారి రాజకీయాలకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు , సంజీవయ్య, బలవారి విజయ్, ×జీఖ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, కార్యదర్శి ఉటకూరి సాయిరాం, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, పీవీ మదన్ మోహన్, కంకణాల సంతోష్, పిన్నా శివకుమార్, ఎౌజీఖీ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కల్తీ, గడువు ముగిసిన ఆహార పదార్థాల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ దాడి: ఇద్దరు వ్యక్తులు అదుపులోకి
















**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్) :** కాలంచెల్లిన ముడిసరుకు, లేబుళ్ళు లేని రసాయన సువాసన ద్రవ్యాలు ఉపయోగించి నాసిరకం ఆహార పదార్థాలను తయారుచేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అక్రమ తయారీ కేంద్రాన్ని సైబరాబాద్ సీపీ టాస్క్‌ఫోర్స్ (శంషాబాద్ జోన్) బృందం అదుపులోకి తీసుకుంది. ఈ దాడిలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ. 4,07,300 విలువైన ఆహార పదార్థాలు మరియు ముడిసరుకును స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.......... వీ/o కెఎస్ఎం ఫుడ్ ప్రోడక్ట్స్ యజమాని మహ్మద్ ఖాలీద్ వ్యాపారంలో ఆశించినంత లాభాలు రాకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మేనేజర్ సంతోష్ కుమార్‌తో కలసి పథకం వేశాడు. గడువు ముగిసిన ముడిసరుకులు, లేబుళ్ళు లేని సువాసన ద్రవ్యాలను ఉపయోగించి ఆహార పదార్థాలను తయారు చేయడం ప్రారంభించాడు. ఖచ్చితమైన సమాచారం ఆధారంగా శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రంగా రెడ్డి జిల్లా ఆదిబట్ల మునిసిపాలిటీ పరిధిలోని బొంగుళూర్ గ్రామంలో ఉన్న వీ/o ఖూవీ ఫుడ్ ప్రోడక్ట్స్ (డోర్ నెం. 4-28, సర్వే నెం. 42) తయారీ కేంద్రంపై దాడి చేశారు. పరిశీలనలో అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో, గడువు ముగిసిన పదార్థాలతో ఆహారాన్ని తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని హెచ్-ఫాస్ట్ బృందానికి తెలియజేసి, స్వాధీనం చేసుకున్న పదార్థాలతో సహా నిందితులను చట్టపరమైన చర్యల నిమిత్తం ఘటనా స్థలంలోనే వారికి అప్పగించారు. తుది ప్రక్రియ అనంతరం నిందితులను మరియు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల కోసం ఆదిబట్ల పోలీసులకు అప్పగించారు. ఆదిబట్ల పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు




జరుపుతున్నారు. ప్యాక్ చేసిన ఆహార పదార్థాలను కొనుగోలు చేసే ముందు తయారీ తేదీ, గడువు ముగిసే తేదీ బ్యాచ్ నంబర్, వాడిన పదార్థాల వివరాలు మరియు సరైన లేబులింగ్ ఉందో లేదో పరిశీలించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు ముగిసిన, నాణ్యత లేని, అపరిశుభ్రమైన పదార్థాలను కొనవద్దని సూచించారు. కల్తీ లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయాలు మరియు తయారీపై అనుమానం వస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడిని శంషాబాద్ జోన్ ఇన్స్‌పెక్టర్ డి. కృష్ణ మోహన్ నేతృత్వంలో ఎస్ ఐ లు కె. మన్సూర్ అలీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, హెచ్.ఫాస్ట్ బృందం ,జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాకేష్ సంయుక్తంగా నిర్వహించారు. సోన్ పాపిడి / కాటన్ సోన్ పాపిడి: సుమారు 1560 జార్లు (విలువ: రూ. 2,26,000/-)పల్లి పట్టీ / చిక్కీ: చిన్న కాటన్లు: 72 జార్లు, పెద్ద కాటన్లు: 168 జార్లు, మొత్తం: 240 జార్లు (విలువ: రూ. 34,800/-) లేబుల్ లేని సువాసన ద్రవ్యాలు/పదార్థాలు: డైరీ మిల్క్ ఫ్లేవర్ (1 లీటర్), బనానా ఫ్లేవర్, ఫ్రెష్ మిల్క్ ఫ్లేవర్, టేబుల్ బటర్ ఫ్లేవర్, మిల్కీ బటర్ ఫ్లేవర్, కోకో పౌడర్ (1 కేజీ - 04 ప్యాకెట్లు), లేబుల్ లేని బెల్లం (670 కేజీలు) (మొత్తం విలువ: రూ. 38,500/-) గడువు ముగిసిన / సరైన లేబుల్ లేని పదార్థాలు: సీఈసీ ఫ్లేవర్ (500 మి.లీ - 3 సీసాలు), గణేష్ కాజూ డ్రై ఫ్రూట్స్ (1 కేజీ), కొబ్బరి పొడి (1 కేజీ - 3 ప్యాకెట్లు), 999 మైదా (50 కేజీల బస్తాలు - 72 బస్తాలు, విలువ: రూ. 1,08,000/-) మొత్తం స్వాధీనం చేసుకున్న పదార్థాల విలువ: రూ. 4,07,300 లు స్వాధీనం చేసుకున్నారు.

## అనుమతులు లేని వాహనాలు నడిపితే సహించే ప్రసక్తే లేదులిసబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి




**వలిగొండ ఆగస్టు 15**
అనుమతి లేని వాహనాల పై రోడ్డు మీద ప్రయాణిస్తే సహించే ప్రసక్తి లేదని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వలిగొండ మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 12 ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. అలాగే హెల్మెట్ మరియు ఇన్సూరెన్స్ లేని వాహనాల యజమానులకు జరిమానా విధించి ట్రాఫిక్ ప్రమాణాలను అందరూ విధిగా పాటించాలి అని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనల పాటించని వాహనదారులపై, మద్యం సేవించి వాహనాలు నడుతున్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆగస్టు 15**
వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ యువజన సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో దశరథ ,మండల పరిషత్ కార్యాలయంలో జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ జర్నలిస్ట్ మరియు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి, సింగిల్ కార్యాలయంలో గరిసే రవి, గౌడ సంఘం ఆధ్వర్యంలో కొండూరు అంజయ్య తదితరులు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగా ఈరోజు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నామని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని సహదేవ గౌడ్,పాశం సత్తిరెడ్డి, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, తుమ్మల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ 7వ వార్డులో ఘనంగా జెండా ఆవిష్కరణ



**అలియాబాద్ ఆగస్ట్ 15**
మున్సిపాలిటీ 7వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోకౌన్సిలర్లు గురక కుమార్ యాదవ్, ఎం.డి. యూసుఫ్, బాబా దాసరి రవీందర్, హపావత్ వెంకటేష్ నాయక్, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి ప్రజలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.








**కూకట్ పల్లి : ఆగస్టు 15 (పీపుల్స్ న్యూస్)**

ఆల్విన్ కాలనీ డివిజన్ కేటీఆర్ కాలనీ లో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. భగత్ సింగ్ నగర్ సొసైటీ అధ్యక్షుడు సర్దార్ కరణ్ సింగ్ తో ముఖ్య అతిథిగా హాజరైన జైఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారుడు ఎరవెల్లి జగన్ కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ కరణ్ సింగ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ పనిచేస్తోందన్నారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు పెన్సిల్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్,మహర్వాన్ సింగ్,ప్రవీణ్ కుమార్,మహేందర్ సింగ్,సుర్జిత్ సింగ్,దీపక్ సింగ్,అర్జున్ సింగ్,దుర్గేష్ సింగ్,గోవింద సింగ్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకగా త్రివర్ణ పతాకావిష్కరణ

**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మండలం, పోతాయిపల్లి, ఆగస్టు 15**





దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో జవాబుదారితనం మరింత పెరగాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శామీర్‌పేట మండలం పోతాయిపల్లి గ్రామంలో ఘనంగా త్రివర్ణ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి గౌడ్, అద్రస్పల్లి చంద్రశేఖర్, కృష్ణ గౌడ్, దర్శన్ గౌడ్, జాలిగం నాగేష్, బిక్షపతి గౌడ్, సదాశివ, నాగచంద్రం గౌడ్ తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యవస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ పారదర్శకత, జవాబుదారితనం పెరిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు నివా ళులర్పించి, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# ఓటిటి బాటపట్టిన చెన్నై లవ్ స్టోరీ



కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ' ఓటిటి బాట పట్టింది. రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి యూత్‌కు కనెక్ట్ అయింది. ఇప్పుడీ ప్రేమకథ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. సోనీలివ్ వేదికగా ఆగస్టు 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు సంస్థ అధికారికంగా తెలిపింది. కథేంటంటే..: నివి (శ్రీ గౌరీ ప్రియ) తను ప్రేమించిన అబ్బాయి అజయ్ (త్రిగుణ్)తో కలిసి పెళ్లికి సిద్ధమవుతుంది. కానీ, తీరా ముహూర్త సమయానికి పెళ్లి పీటలెక్కాల్సిన ఆ కుర్రాడు తాను మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి.. బ్రేకప్ చెప్పి వెళ్లిపోతాడు. ఆమెని ఆ బాధ నుంచి బయట పడేసేందుకు మిత్రులు చెన్నైకి తీసుకెళ్లినా ఏ మార్పూ రాదు. పైగా ప్రేమ విఫలమైన బాధలో దేవదాసులా మందుకు బానిసవుతుంది. అలాంటి సమయంలో ఆమె ఉంటున్న ఇంట్లోకి స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) అడుగు పెడతాడు. అతనొక అనాథ. దర్శకుడవ్వాలన్న ఆశతో చెన్నైలోకి అడుగు పెట్టిన అతనికి.. నివి ఫ్రెండ్స్ గ్యాంగే ఆశ్రయమిస్తారు. మొదట్లో స్టీవెన్ చేసే పనులు నివికి చిరాకు తెప్పించినా.. క్రమంగా అతని మాటలు, చేతలు తనలో మార్పు తెస్తాయి. ఈ క్రమంలోనే బ్రేకప్ బాధ నుంచి బయటపడి.. స్టీవెన్‌కి దగ్గరవుతుంది. మళ్లీ ఆమెలో ప్రేమ చిగురిస్తుంది. మరి ఆ తర్వాత వాళ్లిద్దరి ప్రయాణం ఎలా సాగిందనేది కథ.

# డిసి సక్సెస్‌తో మైత్రీమూవీ మేకర్స్ విజయోత్సవ వేడుక



టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిసి' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని దూసుకుపోతోంది. ఈ సినిమా సాధించిన సంచలన విజయంతో చిత్ర పరిశ్రమలో ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే ఈ సినిమా సాధించిన సక్సెస్ నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'ఎఎ23' టీమ్ మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'డిసి' మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఘనంగా వేడుకలు నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను మైత్రి మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'డిసి చిత్రానికి అఖండ విజయం అందించినందుకు అభినందనలు లోకేష్ కనగరాజ్. ఇప్పుడు ఎఎ23 వంతు! అంటూ మైత్రీ రాసుకొచ్చింది. ప్రస్తుతం డీసీ సక్సెస్ మూడ్‌లో ఉన్న లోకీ త్వరలోనే 'ఎఎ23' ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నాడు.

-----

# విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల




స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854-1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. 'మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల




హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ వైబ్రెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. ఔట్ అండ్ ఔట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ఒకవైపు హిందూ దేవాలయం, మరోవైపు ఇస్లామిక్ శైలిలో నిర్మించిన కట్టడం రెండు విభిన్న ప్రపంచాలను ఒకే ఫ్రేమ్‌లో నిలబెట్టినట్లుగా అనిపిస్తోంది. మధ్యలో ఎగురుతున్న తెల్ల పావురాలు శాంతి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు. అలాగే, హీరోయిన్ బాంధవి శ్రీధర్ ఆధునిక ఆలోచనలు ఉన్న ముస్లిం యువతి (సైరాబాను) పాత్రలో కనిపిస్తున్నారు. వేర్వేరు నేపథ్యాలు, ఆచారాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది, వారి ప్రేమను గెలిపించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అనేదే ఈ సినిమా కథాంశంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు ఫణి కృష్ణ సిరికి ఈ ప్రేమకథను ఎమోషనల్‌గానే కాకుండా, రెండు కుటుంబాల మధ్య జరిగే ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడా తెరకెక్కిస్తున్నారు.

---------

# సంక్రాంతి బరిలో సాయి తేజ్...

## 'సంబరాల ఏటి గట్టు' రిలీజ్ డేట్ ఇదే!




సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ కథానాయకుడిగా, రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటి గట్టు' (ఘ్+) విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు శనివారం వెల్లడించింది. ఈ ప్రకటనతో మెగా అభిమానుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా సాయి దుర్గా తేజ్ తన ఎక్స్ ఖాతా ద్వారా స్పందిస్తూ, "సంక్రాంతికి కలుద్దాం... #SYGonJan12th #SambaraluForSankranthi»» అని పేర్కొంటూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో, సుమారు రూ.125 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం. బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్' తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

'సంబరాల ఏటి గట్టు' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో సాయి దుర్గా తేజ్ సరసన ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. జగపతి బాబు, శ్రీకాంత్, సాయి కుమార్, అనన్య నాగళ్ల, రవి కృష్ణ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లోనే జాతీయ అవార్డు గ్రహీత పీటర్ హెయిన్ నేతృత్వంలో ఒక భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సినిమాలో తేజ్ ఒక ప్రముఖ బాలీవుడ్ సూపర్‌స్టార్‌తో తలపడనున్నారని, ఆయన శక్తివంతమైన ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఈ పాత్ర కోసం సాయి దుర్గా తేజ్ గత రెండేళ్లుగా శారీరకంగా, మానసికంగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాల కోసం గ్రాఫిక్స్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. 'సంబరాల ఏటి గట్టు' చిత్రానికి వెట్రి పళనిస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ యాక్షన్ డ్రామా, భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# కట్టలు తెంచుకున్న రోమాన్స్ ..హుషారు పిట్టలు !




యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. టెన్త్‌లో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ అశ్లీల వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కకు పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (వాసవి గణేశన్)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతడికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్‌లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉంటుందనే దానిపై స్పష్టత ఇచ్చేశారు. 'బస్ స్టాప్', 'ఈరోజుల్లో..' లాంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. ఒకరిపై ఒకరికి ఆకర్షణ.. ఫోన్ ముచ్చట్లు.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి. అంత వరకు చాటుమాటుగా సాగిన రవి - చిట్టీల వ్యవహారం ఇంటిదాకా చేరడంతో ద్వితీయార్ధం ఆసక్తికరంగా మొదలవుతుంది. కాకపోతే ఆయా సన్నివేశాలన్నీ ఊహలకు అందేలా ఉంటాయి. ఇక ఎప్పుడైతే వీళ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇంట్లో వాళ్లకి దొరికిపోతారో అక్కడి నుంచి కథ సీరియస్ టోన్‌లోకి టర్న్ తీసుకుంటుంది. రవి - చిట్టి తప్పటడుగులు వేయడం వెనకున్న కారణాల్ని బలంగా చెప్పే ప్రయత్నం చేశారు. పిల్లలు ఎదురుగా తల్లిదండ్రులు చేసే పనులు వాళ్ల వ్యక్తిత్వాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి.. అతి గారాబం.. తప్పుడు స్నేహాలు, సెల్ ఫోన్ వాడకం వాళ్లని ఎలా తప్పుడు దారుల్లో నడిచేలా పురిగొల్పుతాయన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. పరిణతి లేని ప్రేమికుల్లా ఆ రెండు పాత్రల్లో అన్ష్, వాసవి సహజమైన నటనతో ఆద్యంతం అలరించారు. రొమాంటిక్ సీన్స్ తో పాటు భావోద్వేగ భరిత సన్నివేశాల్లోనూ మెప్పించారు. ముఖ్యంగా చిట్టి పాత్రలో వాసవి చెప్పే డైలాగ్స్.. శైలు పాత్రని ఇబ్బంది పెడుతూ తను చేసే హంగామా యువతకి బాగా వినోదాన్ని పంచిస్తుంది. కథానాయిక తండ్రి పాత్రలో గోవర్ధన్, హీరో తల్లిదండ్రులుగా సునీత, రమేష్ ఆకట్టుకుంటారు. ఇది తెలిసిన కథే అయినా.. యువతరాన్ని ఆకట్టుకునేలా మలచడంలో దర్శకుడు విజయం సాధించాడు.

# విభిన్న కథతో శ్రీవిష్ణు..

## 'కామ్రేడ్ కళ్యాణ్' విడుదల తేదీ ఫిక్స్




విలక్షణ కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల తేదీని చిత్రబృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 9న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపింది.

ఈ విషయాన్ని శ్రీవిష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. "కామ్రేడ్స్! అక్టోబర్ 9న థియేటర్లలో మన 'కామ్రేడ్ కల్యాణ్'తో 'లాల్ సలాం' చెబుదాం" అంటూ విడుదల తేదీ పోస్టర్‌ను షేర్ చేశారు. జనక్‌రామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్‌ఎల్‌పి పతాకంపై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. 1992 నాటి ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా కథ సాగనుంది. శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌తో పాటు సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, మలయాళ నటుడు షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇప్పటికే 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా నుంచి జూన్‌లో విడుదలైన 'ఒరియా పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ గీతాన్ని సిద్ శ్రీరామ్ ఆలపించగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఈ చిత్రానికి సాయిశ్రీరామ్ సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com